శేరిలింగంపల్లి

నమస్తే తెలంగాణ | శుక్రవారం 12 జనవరి 2024 | FRIDAY, JANUARY 12, 2024

## స్వయం పరిపాలన దినోత్సవం



ఉపాధ్యాయుల వేషధారణలో విద్యార్థులు. చిత్రంలో ఉపాధ్యాయులు

కొండాపూర్, జనవరి 11 : విద్యార్థులు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవడంతోపాటు ఎంచుకున్న లక్ష్యాలను చేరుకుంటారని సిద్ధిక్‌నగర్ ప్రభుత్వ పాఠశాలు ఉపాధ్యాయులు రమేశ్ అన్నారు. పాఠశాలలో గురువారం నిర్వహించిన స్వయం పరిపాలన దినోత్సవంలో భాగంగా విద్యార్థులు ఉపాధ్యాయుల వేషధారణతో పాఠాలు బోధిస్తూ అలరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పిరోజీ, భాస్కర్, శ్రీను, తేజ, ప్రతిభ, రేణుక, మాధవి, నాగలక్ష్మి, విశాల్, అఖిల్, విద్యార్థులు పాల్గొన్నారు.

# కార్యకర్తల కృషి మరువలేను

**కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు. చిత్రంలో కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి

బాలానగర్, జనవరి 11 : ప్రాణం ఉన్నంత వరకు కార్యకర్తలను మరువలేనని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. గురువారం బాలానగర్ డివిజన్ వినాయక్‌నగర్‌లోని కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలు నాపై విశ్వాసంతో ప్రచారం చేసి నా గెలుపునకు ఎంతో కృషి చేశారని కొనియాడారు. కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలో మొత్తం 418 బూత్‌లుండగా అన్నింటిలో మొదటి నుంచి ఆధిక్యత కనబరిచి గతంలో ఎప్పుడూలేని మెజార్టీతో గెలిపించి తాను హాట్రిక్ సాధించడానికి దోహదపడ్డారన్నారు. శాసనసభ ఎన్నికల్లో తన గెలుపు కోసం కృషి చేసిన పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటానని స్పష్టం చేశారు. ప్రభుత్వంలో ఉన్నా, లేకపోయినా పర్వాలేదు. ఎల్లప్పుడూ ప్రజల పక్షమే అని తెలిపారు. ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చినా అండగా నిలబడి పరిష్కరిస్తానని తెలిపారు. కొత్తగా వచ్చిన ప్రభుత్వం ఏం చేస్తుంది? ఎలా చేస్తుందో పరిశీలించి తదుపరి నిర్ణయం జరుగుతుందన్నారు. ప్రజాసమస్యల్లే ప్రాధాన్యం.. బీఆర్‌ఎస్ ప్రభుత్వ ఆధ్వర్యంలో ఎంతమేర అభివృద్ధి జరిగిందో అందరికీ తెలుసున్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గం ప్రజల పక్షాన నిలబడి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.

గతంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళితబంధు, బీసీబంధు పథకాలను పునరుద్ధరించాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు దర్శనం శాకయ్య, ప్రధాన కార్యదర్శి ఎండీ ఖాజా, సీనియర్ నాయకులు మందడి సుధాకర్‌రెడ్డి, దారం వెంకటేశం గుప్త, పంజా రాంచందర్ ముదిరాజ్, శ్రీనివాసరాజు, శ్రీనివాస్ ముదిరాజ్, బీఎస్ స్వామి, ప్రేంకుమార్, బాజిని నాగేందర్‌గౌడ్, ప్రభారెడ్డి, సులోచనరెడ్డి, కవిత, స్వాతి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పాడి పంటలతో వర్ధిల్లాలి: ఎమ్మెల్యే గాంధీ



ఎమ్మెల్యే గాంధీకి శుభాకాంక్షలు తెలుపుతున్న లక్ష్మీనగర్ కాలనీ వాసులు

మియాపూర్, జనవరి 11 : నూతన సంవత్సరంతో పాటు సంక్రాంతి పండుగ ప్రజలకు సుఖశాంతులను.. పాడి పంటలను అందించాలని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ఆకాంక్షించారు. ప్రజలందరు సోదరభావంతో ముందుకు సాగాలన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని చందానగర్ బీఆర్‌ఎస్ నేత గుడ్ల ధనలక్ష్మి నేతృత్వంలో బీఆర్‌ఎస్ మహిళా నేతలు, మియాపూర్ డివిజన్ లక్ష్మీనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ఎమ్మెల్యే గాంధీని గురువారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ ప్రజలందరి బాగోగుల కోసం తాను కృషి చేస్తానని గాంధీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వరలక్ష్మి, భవానీ, మాధవి, బాలుచౌదరి, నరేశ్, జయలక్ష్మి, శ్రీధర్, సాంబయ్య, మల్లిఖార్జున్, రత్నకిశోర్, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

## నేడు రక్తదాన శిబిరం

జగద్గిరిగుట్ట, జనవరి 11 : రంగారెడ్డినగర్ డివిజన్ గాంధీనగర్ కమ్యూనిటీహాల్‌లో శుక్రవారం రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు వివేకానంద యువజన సంఘం అధ్యక్షుడు జల్దా లక్ష్మీనాథ్ తెలిపారు. కీళ్ల, గుండె, డెంటల్, షుగర్ వ్యాధులకు ఉచిత వైద్య శిబిరం ఉంటుందన్నారు. జీడిమెట్ల లయన్స్ క్లబ్, మల్లారెడ్డి హాస్పిటల్ సహకారంతో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు జరిగే కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

## చిత్తారమ్మ జాతరకు రావాలి

**ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును ఆహ్వానించిన ఆలయ కమిటీ**



'చిత్తారమ్మ జాతర' ఉత్సవాలకు ఎమ్మెల్సీ రాజును ఆహ్వానిస్తున్న ఆలయ కమిటీ

దుండిగల్, జనవరి 11: గాజులరామారంలో ఈనెల 19 నుంచి 27వ తేదీ వరకు జరిగే 'చిత్తారమ్మ జాతర' ఉత్సవాలకు హాజరుకావాలంటూ గురువారం ఆలయ కమిటీ ప్రతినిధులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును ఆయన కార్యాలయంలో కలిసి ఆహ్వానపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ.. ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది సైతం అమ్మవారి జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ప్రధాన జాతర జరిగే 21వ తేదీన ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజును పాల్గొనాల్సిందిగా కోరగా.. సానుకూలంగా స్పందించారన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కూన అంతయ్య గౌడ్, కమిటీ సభ్యులు బాలరాజు, నర్సింహ, పెంటారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

– నియోజకవర్గం పరిధిలోని పలువురు స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ నేతలు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు, ప్రజలు ఎమ్మెల్సీ రాజు కార్యాలయం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు.

## 5వ రోజు ఎమ్మెల్యే కృతజ్ఞత యాత్ర



కృతజ్ఞత యాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

జీడిమెట్ల, జనవరి 11 : కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్‌ను మూడవ సారి ప్రజలు గెలిపించినందుకు కృతజ్ఞత యాత్ర చేపట్టిన సందర్భంగా గురువారం సుభాష్‌నగర్ డివిజన్‌లో ఎమ్మెల్యే పాదయాత్ర నిర్వహించారు. డివిజన్ పరిధిలోని జె.కె.నగర్, కృష్ణమూర్తినగర్, భాగ్యలక్ష్మికాలనీ, సుభాష్‌నగర్ ఫేజ్ 1, సుభాష్‌నగర్ లాస్ట్ బస్టాప్, వెంకటాద్రినగర్ మీదుగా కొనసాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భారీ మెజార్టీతో గెలిపించినందుకు రెట్టింపు ఉత్సాహంతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జి.సురేశ్ రెడ్డి, ఫిషరీష్ కోఆపరేటివ్ మేడ్చల్ చైర్మన్ మన్నె రాజు, డివిజన్ అధ్యక్షులు పోలె శ్రీకాంత్, మాజీ కౌన్సిలర్ రంగారావు, నాయకులు ఎం.ఎస్.వాసు, బలరాంరెడ్డి, బీజిలి సాంబయ్య, శ్రీనివాస్ గౌడ్, అరుణ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

**సీసీ కెమెరాలను ప్రారంభించిన ఎమ్మెల్యే**

సుభాష్‌నగర్ డివిజన్ పరిధి వెంకటాద్రినగర్‌లో స్థానికులు సోంత నిధులతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీసీ కెమెరాలను నేరాలను అదుపు చేయడంలో, అరికట్టడంలో ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతికి ప్రత్యేక బస్సులు

బాలానగర్, జనవరి 11: సంక్రాంతి పండుగను పురస్కరించుకొని టీఎస్ ఆర్టీసి ప్రత్యేక బస్సులను నడిపిస్తున్నట్లు కూకట్‌పల్లి డివిజన్ డిప్యూటీ ఆర్‌ఎం కవిత, కూకట్‌పల్లి డీఎం ఇసాక్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కూకట్‌పల్లి డిపోకు చెందిన బస్సులను జగద్గిరిగుట్ట బస్‌స్టాప్ నుంచి హన్మకొండ, వరంగల్ ప్రాంతాలకు ప్రత్యేక బస్ సర్వీసులను నడుపుతున్నట్లు తెలిపారు. బీరంగూడ, లింగంపల్లి, చందానగర్ కూకట్‌పల్లి హౌసింగ్‌బోర్డు, విజయవాడలకు కూడా ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు తెలిపారు. తెలంగాణ సరిహద్దు వరకే మహిళలకు పల్లె వెలుగు, డిస్ట్రిక్ ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ, సిటీ ఎక్స్‌ప్రెస్ ఉచిత బస్సు సౌకర్యం ఉంటుందని తెలిపారు. ప్రజలు ఈ ప్రత్యేక బస్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ఆకట్టుకున్న నృత్య ప్రదర్శనలు



గాంధీ శిల్ప బజార్ నేషనల్, సంక్రాంతి సంబరాల్లో భాగంగా మాదాపూర్‌లోని శిల్పారామంలో వివిధ రాష్ట్రాల నుంచి విచ్చేసిన హస్తకళా ఉత్పత్తుల ప్రదర్శన సందర్శకులను ఆకట్టుకుంటుంది. ఆంఫీ థియేటర్‌లో ప్రత్యేకంగా ప్రదర్శిస్తున్న సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేకంగా అలరిస్తున్నాయి. గురువారం నాట్యకల కూచిపూడి డాన్స్ అకాడమీ నిర్వాహకులు ప్రసూనా శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలతో ఆద్యాంతం ఆకట్టుకున్నారు. – కొండాపూర్, జనవరి 11

## స్క్రాప్ గోదాంలో అగ్ని ప్రమాదం

జీడిమెట్ల, జనవరి 11 : విద్యుత్ వైర్లు తెగి పడడంతో ఓ స్క్రాప్ గోదాంలో అగ్ని ప్రమాదం సంబవించింది. జీడిమెట్ల అగ్ని మాపక కేంద్రం అధికారి సుభాశ్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. జీడిమెట్ల ఎస్వీ కో అపరేటీవ్ సోసైటి ఫేజ్ 1లో ఓ స్క్రాప్ గోదాం ఉంది. గురువారం విద్యుత్ వైర్లు తెగిపడడంతో అగ్ని ప్రమాదం సంభవించి మంటలు ఎగిసిపడ్డాయి. స్థానికుల సమాచారంతో జీడిమెట్ల అగ్ని మాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అర్పివేశారు. ఈ మేరకు జీడిమెట్ల పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

IN THE COURT OF THE PRL JUNIOR CIVIL JUDGE AT MEDAK
O.S. NO. 1021 OF 2022

Between:
Sri Patlori Sandeep Reddy ... Plaintiff
AND
Sri Govindgari. Pushkan Reddy ... Defendant

**NOTICE**

To,
Sri Govindgari. Pushkan Reddy s/o Anji Reddy, Aged: 33 years Occu, Business, R/o. Paithra village, Kulchram Mandal, Medak Dist, Presently H.No.24-14, Gandhi Nagar, Rangareddy Nagar Punchsheela colony, Rangareddy Dist, Telangana State 500037.
It is inform you that Plaintiff filled the suit vide O.S.No.1021 of 2022 for Recovery of Amount: the case is posted for appearance of Defendant, and pending before the JUNIOR CIVIL JUDGE COURT at MEDAK. And said case is posted for your appearance, on the day date 22-01-2024. At 10-30 A.M. on otherwise decided on merits.
Date: 2-01-2024
Place: Medak.

Sd/- **Vinod Kumar Srivastav**
Advocate
Address: Flat No: 303, Vazeer Plaza Aprt., Ramalayam, Ram Nagar, Medak. TS-502110.
Cell No.9392012579

## సంక్రాంతికి ఊరెళ్లువారు జాగ్రత్తలు తీసుకోవాలి

శేరిలింగంపల్లి, జనవరి 11: సంక్రాంతికి ఊరెళ్లేవారు పలు జాగ్రత్తలు తీసుకోవాలని మాదాపూర్ జోన్ డీసీపీ జీ.వినీత్ అన్నారు. పండుగను పురస్కరించుకొని సొంతూర్లకు వెళ్లుతున్నవారు పోలీసులకు సమాచారం అందించాలని, విలువైన బంగారం, నగదు, విలువైన వస్తువులు ఇంట్లో ఉంచకుండా బ్యాంకు లాకర్లలో లేదా తెలిసినవారితో భద్రపరచుకోవాలని సూచించారు. సీసీకెమెరాలు ఏర్పాటు చేసుకోవడంతో పాటు సెంట్రల్ లాకింగ్ సిస్టమ్ ఏర్పాటు చేసుకోవాలని పేర్కొన్నారు. కాలనీల్లో అనుమానాస్పదంగా ఎవరైన వ్యక్తులు కనిపిస్తే వెంటనే సంబందిత పోలీసులకు సమాచారం ఇవ్వాలని, లేదా డయల్ 100 నెంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. పోలీసుల సూచనలు పాటింటి తగిన తోడ్పాటును అందించాలని కోరారు.

కుత్బుల్లాపూర్: సంక్రాంతి పండుగకు ఊరెళ్లుతున్న ప్రజలంతా నగరంలో తమ ఇండ్లలో మరింత భద్రతను ఏర్పాటు చేసుకునేందుకు జాగ్రత్తగా ఉండాలని పేట్‌బషీరాబాద్ సీఐ జి.ప్రశాంత్ సూచించారు. గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో అవగాహన కల్పించే ఆటోను ప్రారంభించారు.



కొండాపూర్‌లోని 8వ పోలీసు బెటాలియన్‌లో కొనసాగుతున్న బీ కంపెనీ యాన్యువల్ రీఫ్రెషర్ కోర్సు వ్యాలిడేక్షన్ (ముగింపు) వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్‌లో విజేతలుగా నిలిచిన జట్ల సభ్యులకు బెటాలియన్ కమాండెంట్ సన్నీ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమాండెంట్ కే సుబ్రమణ్యం, సహాయక కమాండెంట్స్ దేవిదాస్ రాథోడ్, వీ నరసింహస్వామి, ఎం రహమాన్, డీ సత్యనారాయణ, కంపెనీ కమాండర్ ఎన్‌వీ ఆది నారాయణరెడ్డి, బెటాలియన్ అధికారులు, సిబ్బందిపాల్గొన్నారు. – కొండాపూర్, జనవరి 11

## నిందితుడు రిమాండ్

జీడిమెట్ల, జనవరి 11: బాలికపై అత్యాచార యత్నానికి పాల్పడిన వ్యక్తిని జీడిమెట్ల పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఎస్ఐ నాయుడు కథనం ప్రకారం..... గుజరాత్‌కి చెందిన అమర్‌నాథ్ (35) చింతల్‌లోని ఓ టెంట్ హౌజ్‌లో పని చేస్తున్నాడు. బుధవారం రాత్రి చింతల్ కల్పనా సోసైటికి చెందిన మైనర్‌బాలిక (13) ఇంటి ముందు ఆడుకుంటుంది. ఈ క్రమంలో అమర్‌నాథ్ బాలిక వద్దకు వెళ్ళి చాక్లెటు ఇప్పిస్తానని టెంట్ హౌజ్ గోదాంకు తీసుకెళ్ళి బాలిక పై హత్యాచార యత్నానికి పాల్పడ్డాడు. బాలిక కేకలు వేయడంతో ఆమెను వదిలివేసి పారిపోయాడు. జరిగిన విషయాన్ని తల్లిదండ్రులకు తెలపడంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు గురువారం నింధితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

**మహిళ మృతదేహం లభ్యం**

గుర్తు తెలియని ఓ మహిళ మృతదేహం లభ్యమైన సంఘటన జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ ఐ ఆంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం.... గాజులరామారం ఉషా ముళ్లపూడి దవాఖానా సమీపంలోని ఓ నీటి గుంటలో మహిళ మృత దేహం పడి ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందింది. విషయం తెలుసుకున్న పోలీసులు మృత దేహాన్ని స్థానికుల సహయంతో బయటకు తీసి పంచనామా నిర్వహించారు. మృతురాలి వయస్సు 30 నుంచి 35 సంవత్సరాలు ఉంటుందని తెలిపారు. ఈ మేరకు జీడిమెట్ల పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఎంఎల్ఆర్ఐటీ కళాశాలలో కైట్ ఫెస్టివల్




కైట్‌ఫెస్టివల్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే మర్రిరాజశేఖర్‌రెడ్డి

దుండిగల్, జనవరి 11: దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని మర్రిలక్ష్మణ్‌రెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఎంఎల్ఆర్ఐటీ) కళాశాలలో గురువారం కైట్ ఫెస్టివల్(పతుంగుల పండుగ) ఘనంగా జరిగింది. వేడుకలకు కళాశాల సెక్రెటరీ, మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కళాశాలకు చెందిన కేం క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి విద్యార్థులతో కలిసి సరదాగా పతంగులను ఎగురవేశారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ మర్రిలక్ష్మణ్ రెడ్డి, డైరెక్టర్ మర్రి అనుశ్రేయారెడ్డి, ప్రిన్సిపాల్ డా. శ్రీనివాస్‌రావు, డీన్, డా.రాధికాదేవితో పాటు వివిధ విభాగాలకు చెందిన అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వృద్ధురాలు అదృశ్యం



జీడిమెట్ల, జనవరి 11 : దవాఖానకు వెళ్తున్నానని ఇంట్లో చెప్పి వెళ్లిన ఓ వృద్ధురాలు అదృశ్యమైన సంఘటన జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ నాయుడు తెలిపిన వివరాల ప్రకారం.... సంజయ్ గాంధీనగర్‌కు చెందిన సరోజీని (80) వైద్యం కోసం షాపూర్‌నగర్‌లోని ఈఎస్ఐ దవాఖానాకు వెళ్తున్నానని చెప్పి ఇంటి నుంచి వెళ్లింది. రాత్రి అయినా ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు సరోజీని కోసం వెతికిన జాడ దొరకలేదు. సరోజీని కుమారుడు తులసీరామ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

Date: 14/12/2023

**I.A. NOTICE**
**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE MEDCHAL MALKAJGIRI DISTRICT AT: MEDCHAL**
I.A No. 53 of 2020
IN
O.S.No.190 of 2015

Between: G.Sai Baba ... Petitioner/Plaintiff
And
G. Shivudu & others ...Respondent/Defendant

To
1. G. Shivudu, S/o Late G. Pentataih, Aged About 72 years, Occ: Retired Employee R/o Portion of House Plot No. 115, Rajendra Colony Quthbullapur Road, Suchitra, Jeedimetla, Ranga Reddy District
2. Smt.G.Chandrakala, W/o G.Shivudu,, Aged About 58 years, Occ: Houisehold R/o Portion of House Plot No. 115, Rajendra Colony Quthbullapur Road, Suchitra, Jeedimetla, Ranga Reddy District
3. Smt. D.Latha @Shiva Lakshmi W/o Late D. Narsing Rao, Aged about 46 years, Occ: Railway employee, R/o H.No. 10-3-26/A/6 Near Vaddera Basthi Community hallAddagutta, East Marredpally, Secundrabad.
... Respondent/Defendant 1 to 3

WHEREAS the plaintiff has filed the above suit for Partition and Separate Possession against you and others in respect of the suit schedule property, and same was dismissed for default and our client filed restoration petition along with condone delay application and as you evading service of above I.A Notices in the above petition addressed to you. Therefore, please take notice in I.A No. 53 of 2020 in O.S.No.190 of 2015 is now stands posted to 31/01/2024 at 10.30 a.m. for your appearance in the above Court. In default thereof, the matter will be decided exparte.

(By order OF THE COURT)
**Sd/- T. SHIVA KUMAR, B. VINOD KUMAR**
Advocates
Office: Flat No. 105, 2nd Floor, Shiva Ganesh Nilayam, Beside Medchal Court Complex, Medchal-Municipality, Medchal, Malkajgiri

## మంజీరా లీకేజీలను నివారించండి



వాటర్ బోర్డు డీజీఎంకు వినతి పత్రం ఇస్తున్న కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్

మియాపూర్ , జనవరి 11 : డివిజన్ పరిధిలోని కాలనీలలో మంజీరా లీకేజీలను నివారించాలని అధికారులు తగు పర్యవేక్షణ చేపట్టాలని మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ కోరారు. డివిజన్ పరిధిలోని తాగునీటి వసతి విస్తరణ, ఇతర సమస్యలపై వాటర్ బోర్డు డీజీఎంకు కార్పొరేటర్ శ్రీకాంత్ గురువారం కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా డివిజన్‌లోని పలు కాలనీలో పది సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన పైప్‌లైన్ స్థానంలో కొత్త వాటివి ఏర్పాటు చేయాలని కార్పొరేటర్ కోరారు. డ్రైనేజీ సమస్యలకు యుద్ధ ప్రాతిపదికన పరిష్కారం చూపాలన్నారు. మంజీరా పైప్‌లైన్ లీకేజీ లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపట్టాలని, అవసరమైన చోట యుద్ధప్రాతిపదికన మరమ్మతులను పూర్తి చేయాలని ఉప్పలపాటి శ్రీకాంత్ కోరారు. వాటర్ వర్క్స్ మేనేజర్ సునీత, రమేష్, కిరణ్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## మతిస్థిమితంలేని బాలుడి అదృశ్యం

అల్లాపూర్, జనవరి 11 : ఇంట్లో నుంచి బయటకు వెళ్లిన ఓ మతిస్థిమితం లేని బాలుడు అదృశ్యమైన సంఘటన అల్లాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. అల్లాపూర్ ఇన్‌స్పెక్టర్ శ్రీపతి ఆంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం.. అల్లాపూర్ అజీజ్‌నగర్‌కు చెందిన షేక్ ఇంతియాజ్(12)ఈ నెల 10న బుధవారం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో ఆందోళన చెందిన బాలుడి తల్లిదండ్రులు తెలిసివారి ఇళ్లల్లో వెతికినా ఆచూకీ లభించకపోవడంతో అల్లాపూర్ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## ఘనంగా వడ్డే ఓబన్న జయంతి ఉత్సవాలు



వడ్డే ఓబన్న జయంతి వేడుకలలో పాల్గొన్న ఎమ్మెలే కృష్ణారావు, కార్పొరేటర్ సతీశ్‌గౌడ్

బాలానగర్, జనవరి 11: వడ్డెర కులస్తుల ఆరాధ్య దైవం వడ్డే ఓబన్న జయంతి వేడుకలు ఫతేనగర్‌లో ఘనంగా జరిగాయి. గురువారం ఫతేనగర్ వడ్డెర బస్తీలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ పండాల సతీశ్‌గౌడ్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వడ్డే ఓబన్న చిత్రపటాలకు పూలమాలలు వేశారు. అనంతరం వడ్డెర కులస్తుల జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం అధ్యక్షుడు సాగరకృష్ణ, బండారి శ్రీనివాస్ రాజు, రాజు, లక్ష్మణ్, గిరి పాల్గొన్నారు.

**జగద్గిరిగుట్ట** : స్వాతంత్ర్య పోరాటంలో ఒడ్డెర ఓబన్న సేవలు గొప్పవని కార్పొరేటర్ జగన్ అన్నారు. జగద్గిరిగుట్ట చివరి బస్టాపులో గురువారం వడ్డెరసంఘం నిర్వహించిన ఓబన్న జయంతిలో ఆయన పాల్గొని నివాళులర్పించి పండ్లు పంచారు. కార్యక్రమంలో స్థానిక నేతలు, సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

Date: 6/12/2023

**I.A. NOTICE**
**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE MEDCHAL MALKAJGIRI DISTRICT AT: MEDCHAL**
I.A No. 54 of 2020
IN
O.S.No.190 of 2015


Between: G.Sai Baba ... Petitioner/Plaintiff
And
G. Shivudu & others ...Respondent/Defendant

To
1. G. Shivudu, S/o Late G. Pentataih, Aged About 72 years, Occ: Retired Employee R/o Portion of House Plot No. 115, Rajendra Colony Quthbullapur Road, Suchitra, Jeedimetla, Ranga Reddy District
2. Smt.G.Chandrakala, W/o G.Shivudu,, Aged About 58 years, Occ: Houisehold R/o Portion of House Plot No. 115, Rajendra Colony Quthbullapur Road, Suchitra, Jeedimetla, Ranga Reddy District
3. Smt. D.Latha @Shiva Lakshmi W/o Late D. Narsing Rao, Aged about 46 years, Occ: Railway employee, R/o H.No. 10-3-26/A/6 Near Vaddera Basthi Community hallAddagutta, East Marredpally, Secundrabad.
... Respondent/Defendant 1 to 3

WHEREAS the plaintiff has filed the above suit for Partition and Separate Possession against you and others in respect of the suit schedule property, and same was dismissed for default and our client filed restoration petition along with condone delay application and as you evading service of above I.A Notices in the above petition addressed to you. Therefore, please take notice in I.A No. 53 of 2020 in O.S.No.190 of 2015 is now stands posted to 31/01/2024 at 10.30 a.m. for your appearance in the above Court. In default thereof, the matter will be decided exparte.

(By order OF THE COURT)
**Sd/- T. SHIVA KUMAR, B. VINOD KUMAR** , Advocates
Office: Flat No. 105, 2nd Floor, Shiva Ganesh Nilayam, Beside Medchal Court Complex, Medchal-Municipality, Medchal, Malkajgiri

## క్రిస్మస్, నూతన సంవత్సర కిట్ల పంపిణీ



తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన క్రిస్మస్, నూతన సంవత్సరానికి సంబంధించిన కిట్లను గురువారం పేట్ బషీరాబాద్‌లోని ఎన్‌సీసీ అడ్మిన్‌స్ట్రేషన్ 177 ప్రెసిడెన్సీ అవెన్యూలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ వ్యవస్థాపక అధ్యక్షులు డా.శ్యామ్‌పాల్ కొలకలూరి, రాష్ట్ర అధ్యక్షుడు అలవాల కర్ణాకర్, జాతీయ ప్రధాన కార్యదర్శి సంజీవ తెనాలి, జాతీయ ఉపాధ్యక్షురాలు రెవ బ్రైటీ బ్యూలా, వ్యవస్థాపక అధ్యక్షురాలు గ్రేస్ మేథవ్స్, జాతీయ బాలల విభాగం అధ్యక్షులు పింగిలి శ్యామ్యూల్, యేసుదాస్, శాంత తదితరులు పాల్గొన్నారు. – కుత్బుల్లాపూర్, జనవరి 11

## భర్త వేధింపులు తాళలేక భార్య ఆత్మహత్య

దుండిగల్, జనవరి11: భర్తవేధింపులు తాళలేని ఓ వివాహిత ఇంట్లో ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన సూరారం పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం జరిగింది. పోలీసులు కథనం ప్రకారం... షేక్‌ఫర్జానా (35), షేక్ ఖదీర్‌ఆలీ దంపతులు. వీరికి ఇద్దరు కూతుర్లు ఉన్నారు. సూరారం కాలనీలోని రాజీవ్ గృకల్ప సముదాయంలో నివాసముంటున్నారు. ఫర్జానా కృషికాలనీలో ఓ ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తుండగా ఖదీర్‌ఆలీ మద్యంసేవిస్తూ జులాయిగా తిరుగుతుంటాడు. అదే మని అడిగితే భార్యను కొట్టడంతో పాటు వేధింపులకు గురిచేసేవాడు. ఈ విషయంలో గతంలో దుండిగల్ పోలీస్‌స్టేషన్‌లో దంపతులకు కౌన్సెలింగ్ సైతం జరిగింది.

ఈ క్రమంలో పదిరోజుల క్రితం పిల్లల స్కూల్‌ఫీజు చెల్లింపు, ఇంట్లో సరుకుల విషయమై దంపతుల మధ్య గొడవ జరిగింది. దీంతో కోపోద్రిక్తుడైన ఖదీర్‌ఆలీ భార్యపై చేయిచేసుకుని ఇంట్లోనుంచి వెళ్లిపోయాడు. పది రోజులుగా భర్త ఇంటికి రాకపోవడంతో మనస్థాపానికి గురైన ఫర్జాన గురువారం ఇంట్లోని ఉరేసుకుని బలవన్మరనం చెందింది. మృతురాలి కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, ఖదీర్‌ఆలీని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నాడు. కేసు దర్యాప్తులో ఉందని పోలీసులు వెల్లడించారు.

## అనుమతుల్లేని నిర్మాణాలు కూల్చివేత

దుండిగల్, జనవరి 11 : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అనుమతులు లేకుండా వెలసిన నిర్మాణాన్ని మున్సిపల్ అధికారులు గురువారం తొలగించారు. నిజాంపేట్ కార్పొరేషన్ రాజీవ్‌గృహకల్ప సముదాయం వద్ద బస్టాప్‌ను ఆనుకుని గత కొంత కాలంగా ఓ వ్యక్తి అనుమతులు లేని బహుళ అంతస్తుల నిర్మాణం చేపట్టాడు. ఈ విషయమై స్థానికులు పలుమార్లు స్థానికంగా ఆందోళనకు దిగారు. బస్టాండ్‌ను ఆక్రమించి నిర్మాణం చేపడుతున్నా అధికారులు ఎందుకు స్పందించడం లేదంటూ తీవ్ర విమర్శలకు దిగారు. పైగా నిర్మాణానికి ఎటువంటి అనుమతులు లేకున్నా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదంటూ పలుమార్లు కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు.

ఈ నేపథ్యంలో గురువారం నగర పాలక సంస్థ అసిస్టెంట్ సిటీ ప్లానర్ (ఏసీపీ)శ్రీనివాసరావు, సెక్షన్ అధికారి ప్రశాంతి, టౌన్ ప్లానింగ్ సిబ్బందితో కలిసి సదరు నిర్మాణాన్ని పరిశీలించా రు. అదే సమయంలో పరిసర ప్రాంతాల్లోని రోడ్లను ఆక్రమించి నిర్మించిన మెట్లు, ర్యాంపులను తొలగించారు. అయితే బిల్డింగ్ మొత్తానికి అనుమతి లేకుంటే కేవలం పెంట్‌హౌజ్ స్లాబ్‌ను మాత్రమే నామమాత్రంగా తొలగించాలరంటూ పలువురు స్థానికులు అధికారుల తీరుపై పెదవివిరువడం గమనార్హం.

**PUBLIC NOTICE**

General public is hereby informed and notified that my clients V. Chiranjeevi S/o. V. Muni Rathnam are intending to purchase House bearing No. 3-4-10, on Plot No. 91/A, in survey nos. 43, 45, 46, 47, 48, and 49, admeasuring an extent of 111 sq.yds., or 92.80 sq.mtrs. of built-up area 1142 sq.ft., situated at Sumitranagar, Bag Ameeri Village, Kukatpally Mandal, under GHMC Kukatpally Circle, Medchal - Malkajgiri District (Formerly known as Ranga Reddy District)from Smt. Sarvani D/o. V. Malikarjuna Sarma for valuable consideration. Any person(s) having right, title or interest in respect of the above said property shall come forward and intimate us about their objections within 7 days from the date of this publication, or otherwise the transaction may be completed at the option of our client. The objections, if any, received thereafter shall be deemed to have been waived.

Sd/- **SRIKRISHNA KUYYA**
Advocate
#Flat No.207, CSR Estates, Plot No.42, Saroornagar, Ranga Reddy District. Ph: 9573573447.
Mail Id - srikrishna8673@gmail.com